టీ మీడియా అనుబంధం
T MEDIA
లహరి
ఆధ్యాత్మిక తెలుగు దినపత్రిక
tmedia.net.in.epaper ఎడిటర్ : శివరాజు శ్రీరమ గురువారం 29.01.2026




# జనవరి 29 పంచాంగం

పౌష మాసం, కృష్ణ పక్షం త్రయోదశి తిథి.
సూర్యోదయం6:45,సూర్యాస్తమయం 6:00
తిథి: త్రయోదశి (కృష్ణ పక్షం)
నక్షత్రం: మూల (ఉదయం వరకు), ఆ తర్వాత పూర్వాషాఢ
మాసం: పౌష మాసం
సంవత్సరం: విశ్వావసు నామ సంవత్సరం
శుభ సమయం (అమృత కాలం): ఉదయం 10:00 - 11:30
రాహుకాలం: మధ్యాహ్నం 1:30 - 3:00
దుర్ముహూర్తం: ఉదయం 10:30 - 11:15

# దారులన్నీ మేడారం వైపే



- గద్దెలపైకి పగిడిద్దరాజు,సారలమ్మ
- మహా జాతర ప్రారంభం

**లహరి , జనవరి 28,మేడారం:**

ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరకు తెర లేచింది. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలు.. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు, కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర, కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుంది. ఆదివాసీ కోయ గిరిజన మేడారం మహాజాతర నేడు జనవరి 28, బుధవారం నుంచి జనవరి 31
రకు జరగనుంది.ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతరకు తెర లేచింది. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలు.. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు, కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర, కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుంది. ఆదివాసీ కోయ గిరిజన మేడారం మహాజాతర నేడు జనవరి 28, బుధవారం నుంచి జనవరి 31 వరకు జరగనుంది. నాలుగు రోజులపాటు సాగే జాతరకు.. ఇవాళ పగిడిద్దరాజు, సారలమ్మ, గోవిందరాజులను గద్దెల ప్రాంగణంలో ప్రతిష్టించడంతో అంకురార్పణ జరగనుంది. ఉదయం నుంచే భక్తులు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. తెల్లవారుజాము నుంచే గద్దెల దగ్గర భారీ క్యూలైన్లు కనిపించాయి. భక్తులు ముందస్తు మొక్కులు చెల్లించుకున్నారు.కన్నెపల్లి గుడి నుంచి సారలమ్మ, మహబూబాబాద్? జిల్లా గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి నుంచి గోవిందరాజును తీసుకువచ్చి సాయంత్రం మేడారం గద్దెల ప్రాంగణంలో పూజారులు



ప్రతిష్ఠిస్తారు.
వారికి రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్వాగతం పలకనున్నారు. గురువారం సాయంత్రం సమ్మక్క గద్దె మీదకు చేరుకోనున్నారు.
.డేగ కళ్లతో భద్రత
ఈ నేపథ్యంలో మొక్కులు చెల్లించుకునేందుకు లక్షల మంది భక్తులు జాతరకు తరలి వస్తున్నారు. మహాజాతర నిర్వహణలో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా పోలీసులు, తొలిసారిగా టెక్నాలజీతో భద్రత కల్పిస్తున్నారు.టెక్నాలజీ కెమెరాలతో పాటు, గగనతలం నుంచి డ్రోన్? కెమెరాలు.. డేగ కళ్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. మేడారంలో ఏర్పాటుచేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి, చుట్టూ 20 కిలో మీటర్ల మేర టెక్నాలజీతో నిఘా పెట్టారు. జాతర నిర్వహణలో పోలీస్ శాఖ కీలమైన పాత్ర పోషిస్తోంది. అమ్మవార్లను గద్దెలపైకి తీసుకురావడం నుంచి వన ప్రవేశం చేసే వరకూ, క్రౌడ్ కంట్రోల్ మేనేజ్ మెంట్, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ లు,వీవీఐపీ ల భద్రతను పూర్తిగా పోలీస్ శాఖ పర్యవేక్షిస్తుంది. కోటి 50 లక్షల మంది
ఈసారి జాతరకు కోటి 50 లక్షల మంది హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. 13 వేల మంది పోలీసులతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. 20 డ్రోన్ కెమెరాలు, 480 సీసీ కెమెరాలను, కమాండ్ కంట్రోల్ రూమ్కు అనుసంధానం చేసి 24/7 మానిటరింగ్ చేస్తున్నారు. దీంతో అన్ని దారులు మేడారం వైపునకే దారి తీస్తున్నాయి. నాలుగువేలకు పైగా ఆర్టీసీ బస్సులు, దాదాపు రెండు లక్షలకు పైగా ప్రైవేటు వాహనాలు, హెలికాప్టర్లు, ఎడ్ల బండ్లు... ఇలా అన్ని మార్గాల్లో చలో మేడారం అంటున్నారు భక్తులు.మేడారం మహా జాతరకు ఆరు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు. మొత్తం 5 రూట్ల ద్వారా భక్తుల రాకపోకలు సాగుతాయి.

# షిర్డీ సాయి బాబా



**లహరి , జనవరి 28, ఆధ్యాత్మికం:**

షిర్డీ సాయి బాబా (జననం 1838?--- మరణం అక్టోబర్ 15 , 1918) భారతదేశం అంతటా మరియు యునైటెడ్ స్టేట్స్ ,కరేబియన్ వరకు ఉన్న ప్రవాస సమాజాలలో హిందూ , ముస్లిం భక్తులకు ప్రియమైన ఆధ్యాత్మిక నాయకుడు . సాయి బాబా అనే పేరు ముస్లింలు పవిత్ర వ్యక్తిని సూచించడానికి ఉపయోగించే పెర్షియన్ పదం సాయి నుండి మరియు బాబా అనే హిందీలో తండ్రిని సూచిస్తుంది.సాయి బాబా తొలినాళ్ళు ఒక రహస్యం. చాలా కథనాలు ఆయన హిందూ బ్రాహ్మణుడిగా జన్మించారని , ఆ తర్వాత సూఫీ ఫకీరు లేదా భిక్షువు ఆయనను దత్తత తీసుకున్నారని పేర్కొంటున్నాయి. తరువాతి జీవితంలో ఆయనకు హిందూ గురువు ఉన్నారని చెప్పుకున్నారు . సాయి బాబా 1858లో పశ్చిమ భారతదేశంలోని మహారాష్ట్ర రాష్ట్రంలోని షిర్డీకి చేరుకున్నారు . 1918లో మరణించే వరకు అక్కడే ఉన్నారు.మొదట్లో షిర్డీ గ్రామస్తులు పిచ్చివాడిగా ఖండించారు , శతాబ్దం చివరి నాటికి సాయిబాబాకు హిందువులు , ముస్లింలు గణనీయమైన సంఖ్యలో అనుచరులు ఉన్నారు, ఆయన తన బోధనలు , రోగులను స్వస్థపరచడం వంటి స్పష్టమైన అద్భుతాల ప్రదర్శన ద్వారా ఆకర్షితులయ్యారు. ఆయన ముస్లిం టోపీని ధరించారు , తన జీవితంలో ఎక్కువ భాగం షిర్డీలోని ఒక పాడుబడిన మసీదులో నివసించారు, అక్కడ ఆయన ప్రతిరోజూ నిప్పును మండిస్తూ ఉండేవారు, ఇది కొన్ని సూఫీ ఆజ్ఞలను గుర్తుకు తెస్తుంది. అయినప్పటికీ ఆయన ఆ మసీదుకు ద్వారకామాయి అని ఒక నిర్ణయాత్మక హిందూ పేరు అని పేరు పెట్టారు ,పురాణాలు , భగవద్గీత , హిందూ ఆలోచన యొక్క వివిధ శాఖల గురించి గణనీయమైన జ్ఞానం కలిగి ఉన్నారని చెబుతారు. సాయిబాబా బోధనలు , ఉపమానాల రూపాన్ని తీసుకున్నాయి .హిందూ , ఇస్లాం , పేదల , రోగుల పట్ల ఆయనకున్న సానుభూతిని ప్రదర్శించాయి.షిర్డీ ఒక ప్రధాన తీర్థయాత్ర స్థలం, ఉపాసనీ బాబా మెహర్ బాబా వంటి ఇతర ఆధ్యాత్మిక వ్యక్తులు సాయి బాబా బోధనలను ప్రశంసించారు.

టీ మీడియా అనుబంధం
లహరి
ఆధ్యాత్మిక తెలుగు దినపత్రిక

# సంజీవని తెచ్చిన సంజీవరాయ స్వామి



**లహరి , జనవరి 28, ఒంటిమిట్ట/ తిరుపతి:** ఒంటిమిట్టలోని శ్రీ ఆంజనేయస్వామివారు సంజీవరాయస్వామిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. సంజీవరాయని ఆలయ పురాణ ప్రాశస్త్యం ఇలా ఉంది.ఒంటిమిట్ట గుడిలో సీతాలక్ష్మణులు ఇరువైపులా ఉండగా కోదండం ధరించి శ్రీ రామచంద్రుడు దర్శనమిస్తాడు. ఇది అరణ్యవాస కాలం నాటి దృశ్యం. అప్పటికి ఇంకా శ్రీరామచంద్రుని దర్శనం హనుమంతునికి కాలేదు. ఆ కారణం చేతనే ఒంటిమిట్ట గుడిలో ఆంజనేయస్వామి లేడంటారు. రామాలయం అంటే భూమికి దిగిన వైకుంఠమని, రాముని బంటును కావున ఎదురుగా ఉండి సేవ చేసుకుంటానని ఆంజనేయస్వామి చెప్పినట్టు పురాణాల ద్వారా తెలుస్తోంది. అందుకే ఒంటిమిట్ట గుడికి ఎదురుగా సంజీవరాయస్వామిగా కొలువుదీరి ఉన్నాడు. రామరావణ యుద్ధంలో వానరులు మరణించినపుడు, లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు రెండుసార్లు హిమాలయ పర్వతాలు దాటి మహేంద్రగిరికి వెళ్లి నాలుగు రకాల సంజీవని మూలికలను ఆంజనేయుడు తెచ్చినట్టు పురాణ కథనం. కావునఇక్కడి స్వామివారికి సంజీవరాయస్వామిఅని పేరు వచ్చింది.చెరువు కట్ట మీద కూడా ఆంజనేయస్వామివారు కొలువై ఉన్నారు. నీటివల్లగానీ, వరిపొలాల్లో తిరుగుతున్నపుడు గానీ, ఈ బాటలో యాత్ర చేస్తున్నప్పుడు గానీ ప్రాణభయం కలగకుండా ఈ ఆంజనేయస్వామి కాపాడతారని భక్తుల నమ్మకం. ఇక్కడి స్వామివారు శారీరక మానసిక రోగాలు పోగొడుతూ భక్తులను అనుగ్రహిస్తున్నారు.

# శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు



**లహరి, జనవరి 28, తిరుపతి:** శ్రీ కపిలేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్ర?వ?రి 8 నుండి 17వ తేదీ వరకు వైభవంగా జరగనున్నాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 7న శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం జరుగనుంది. ఫిబ్రవరి 04వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ప్రతిరోజూ ఉదయం 7 నుండి 9 గంటల వరకు, తిరిగి రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయి.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు

తేదీ-8-2-2026,ఉద?యం -- ధ్వజారోహణం (ఉ.6.05 గంట?ల?కు -- మ?క?ర ల?గ్నం),
ప?ల్ల?కీ సేవ? (ఉ.7 నుండి 9 గంట?ల వ?ర?కు) , రాత్రి -- హంస వాహనం,9-2-2026
ఉద?యం -- సూర్యప్రభ వాహనం, రాత్రి -- చంద్రప్రభ వాహనం,10-2-2026ఉద?యం -- భూత వాహనం, రాత్రి -- సింహ వాహనం,11-2-2026ఉద?యం -- మకర వాహనం, రాత్రి -- శేష వాహనం,12-2-2026ఉద?యం -- తిరుచ్చి ఉత్సవం, రాత్రి అధికారనంది వాహనం,13-2-2026ఉద?యం -- వ్యాఘ్ర వాహనం,రాత్రి -- గజ వాహనం,14-2-2026ఉద?యం -- కల్పవృక్ష వాహనం ,రాత్రి -- అశ్వ వాహనం, 15-2-2026ఉద?యం -- రథోత్సవం (భోగితేరు), రాత్రి -- నందివాహనం,
16-02-2026ఉద?యం -- పురుషామృగవాహనం (ఉ.8 నుండి 10 గంట?ల వ?ర?కు),
సాయంత్రం -- శివపార్వతుల కల్యాణోత్సవం (సా.6 నుండి రాత్రి 7.30 గంట?ల వ?ర?కు), రాత్రి -- తిరుచ్చి ఉత్సవం (రా.8 నుండి 10 గంట?ల వ?ర?కు),17-02-2026
ఉద?యం -- సూర్యప్ర?భ వాహ?నంపై న?ట?రాజ?స్వామివారు (ఉ.6.30 నుండి 9 గంట?ల వ?ర?కు),త్రిశూలస్నానం (ఉ.9 నుండి 10.30 గంట?ల వ?ర?కు),సాయంత్రం -- ధ్వజావరోహణం (సా.6 నుండి రాత్రి 7.30 గంట?ల వ?ర?కు),రాత్రి -- రావణాసుర వాహనం (రా.8 నుండి 10 గంట?ల వ?ర?కు).ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్? ఆధ్వర్యంలో ప్రతిరోజూ వాహనసేవల ముందు కోలాటాలు, భజన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించనున్నారు.

# చిన్న అల్లం ముక్క ఇన్ని లాభాలా

**లహరి , జనవరి 28, ఆరోగ్యం:**
అల్లం కేవలం వంటకు రుచిని ఇవ్వడమే కాదు, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీనిలోని యాంటీ ఇన్?ఫ్లమెటరీ గుణాలు జలుబు, నొప్పులను తగ్గిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ నియంత్రణకు, రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడానికి అల్లం తోడ్పడుతుంది. మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే మంచి ఆరోగ్యం సొంతం.అల్లం వంటలకు కేవలం మంచి రుచిని ఇవ్వడమే కాదు.. ఇంకా అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అల్లంలో ఇందులో ఉండే యాంటీ ఇన్?ఫ్లమెటరీ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలకు అల్లంతో చెక్? పెట్టొచ్చు. జలుబు, దగ్గు, తలనొప్పి, మైగ్రేన్, నడుంనొప్పి, వెన్నుపూస నొప్పి, మోకాలి నొప్పులు, జాయింట్ పెయిన్స్ వంటి సమస్యలను తగ్గించడానికి అల్లం మంచి మెడిసిన్. ఆకలిని పెంచడంలో అల్లం బాగా సహాయ పడుతుంది. ముఖ్యంగా కీమోథెరపీ, రేడియోథెరపీ, క్యాన్సర్ బాధితులకు ఆకలి తగ్గిపోతుంది.అల్లం రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. చర్మాన్ని మెరిసేలా చేసి, జుట్టును బలంగా, ఒత్తుగా ఉంచుతుంది. ఒత్తిడిని తగ్గించి మనస్సును ప్రశాంతంగా ఉంచడంలో కూడా ఇది ఎంతో సహాయపడుతుంది. ఆరోగ్యాన్ని మెరుగుపరచే ఈ సహజ ఔషధాన్ని మీ రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవడం మంచిది. అలాగే ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి కొన్నిసార్లు ఆకలిగా అనిపించదు. ఇందులో నొప్పి, వాపును తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. రోజుకు 2 నుంచి 5 గ్రాముల అల్లంను రెండు వారాల పాటు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.అల్లం జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకం సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. అదనపు



కొవ్వును కరిగించి బరువు తగ్గడంలో సహాయపడుతుందే కాకుండా, చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించి డయాబెటిక్ రోగులకు మేలు చేస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం తినడం లేదా అల్లం నీరు తాగడం శరీర డిటాక్స్?కు సహాయపడుతుంది. ఒక నెలపాటు ప్రతిరోజూ అల్లం తినడం వల్ల శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అల్లంలోని పదార్థాల వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్?ల పరిమాణం తగ్గుతుంది.

# అరటి తొక్కతో చిట్కాలు

**లహరి , జనవరి 28, అర్టికల్స్ :**
వంటగదిని శుభ్రంగా ఉంచుకున్నట్లే, వంట చేయడానికి ఉపయోగించే పాత్రలను కూడా శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అయితే ప్రతిరోజూ వంట చేయడం వల్ల, కొన్ని పాత్రలపై నూనె మొండి మరకలు, నల్లటి పాత్రలపై అంటుకున్న మరకలను సులభంగా తొలగించవచ్చు. అరటి తొక్కలను ఉపయోగించి ఎలా తొలగించవచ్చో ఇక్కడ తెలుసుకుందాం..అరటి తొక్కలోని తెల్లటి లోపలి భాగంలో పొటాషియం, కొన్ని సహజ నూనెలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పాత్రలపై మురికిని తొలగించడంలో సహాయపడతాయి. స్టీల్ లేదా నాన్-స్టిక్ పాత్రలలో మాడిన మొండి మరకలు ఉంటే, వాటిని తొలగించడానికి అరటి తొక్క లోపలి భాగాన్ని పాత్రపై రుద్ది 10 నుంచి 15 నిమిషాలు అలాగే ఉంచాలి. ఆ తర్వాత తేలికపాటి స్క్రబ్బర్?తో శుభ్రం చేయండి. అలాగే అరటి తొక్కపై కొంత టూత్?పేస్ట్?ను అప్లై చేసి కూడా పాత్రలను స్క్రబ్ చేయవచ్చు.మొక్కలకు సహజ ఎరువులుఅరటి తొక్కలలో పొటాషియం, భాస్వరం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. తొక్కలను చిన్న ముక్కలుగా కోసి మట్టిలో పాతిపెట్టాలి. లేదా నీటిలో మరిగించి మొక్కలకు ఈ నీళ్లు పోయాలి. ఇది మొక్కలను పచ్చగాఉంచడానికి సహాయపడుతుంది.లెదర బూట్లు, పర్సులు,బెల్టులు కాలక్రమేణా వాటి మెరుపును కోల్పోతాయి. కాబట్టి అరటి తొక్క లోపలి భాగాన్ని బూట్లపై రుద్ది, ఆపై పొడి గుడ్డతో పాలిష్ చేయండి. ఇది తోలు వస్తువులకు సహజ మెరుపును తిరిగి తెస్తుంది.చర్మ సంరక్షణఅరటి తొక్కలోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని పోషిస్తాయి. మొటిమలు, పొడి చర్మంతో బాధపడేవారు తొక్క లోపలి భాగాన్ని సున్నితంగా రుద్దాలి. ఆ తర్వాత 10 నిమిషాల పాటు అలాగే ఉంచి ముఖం కడిగేయాలి. దీన్ని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం మృదువుగా మారుతుంది. వెండి పాత్రలు మసకబారినా, ఉక్కు పాత్రలు వాటి మెరుపును కోల్పోయినా అరటి తొక్కను ఆ పాత్రలపై రుద్ది, నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇది మెరుపును తిరిగి తెస్తుంది.



# రామారావు గారి మంచితనం

**లహరి , జనవరి 28, సాహిత్యం:**
లలిత, వనిత ఇద్దరూ అక్కచెల్లెళ్లు. వాళ్ళది పేద కుటుంబం. తల్లిదండ్రులు ఇద్దరూ కూలికి పోయేవాళ్ళు. అయితే అకస్మాత్తుగా ఒక రోజున ప్రమాదంలో వాళ్ల అమ్మా నాన్నలు చనిపోయారు! ఆ సమయానికి లలిత చాలా చిన్నది- ఆరేళ్ళు అంతే. వనితేమో కొంచెం పెద్దది; ఆ పాపకు పదేళ్లు. వాళ్ళిద్దరినీ చూసుకునేందుకు బంధువులు ఎవ్వరూ లేరు కూడా. చుట్టు ప్రక్కల వారి సహకారంతో కొద్ది రోజులు నెట్టుకొచ్చాక, చివరికి వనిత రామారావు గారి ఇంట్లో పనికి కుదురుకున్నది.రామారావుగారు మంచి మనిషి. 'చిన్నపిల్లల్ని పనిలో? పెట్టుకోకూడదు' అని ముందు వనితని పనిలోకి రానివ్వలేదు ఆయన. అయితే అందరూ నచ్చజెప్పాక, 'ఆ పాప పనిచేస్తూ చదువుకోవాలి' అన్న షరతు మీద ఆయన ఒప్పుకున్నాడు. అయితే వనితకు చదువు ఏమంత అబ్బలేదు. ఆ పాప మనసంతా పనిమీద, చెల్లెమీదే ఉండేది. 'చెల్లెని సరిగ్గా చూసుకోవాలి' అనే ఉండేది ఎప్పుడూ. అంత చిన్న వయస్సులోనే తనకొచ్చే కాస్త నెలజీతాన్నీ రెండు భాగాలు చేసేది వనిత. ఒక భాగాన్ని ఇంటి ఖర్చులకు వాడేది; ఇంకొక సగాన్ని ఒక కుండలో దాచి పెట్టేది.ఒక రోజున ఆ కుండలో ఇక డబ్బు పట్టలేదు- చూస్తే కుండ నిండిపోయి ఉన్నది! లలితకి, వనితకి ఆ డబ్బుతో ఏం చేయాలో తెలియలేదు. అంత డబ్బును ఇంట్లో ఉంచుకోవటం ఏమంత మంచిది కాదు! కొంచెం సేపు ఆలోచించాక, దాన్ని తీసుకొని రామారావుగారి దగ్గరికి వెళ్ళారిద్దరూ- "ఈ డబ్బులు మీ దగ్గర పెట్టుకోండి; ఏమైనా అవసరం పడితే మళ్ళీ



తీసుకుంటాం" అని.ఆయన కాసేపు ఆలోచించి, "చూడమ్మా! లలితది ఇప్పుడు బడికెళ్ళే వయస్సు. నిజానికి నువ్వూ బడికి వెళ్ళాలి- కానీ? వెళ్ళట్లేదు. ఒక పని చేద్దాం. ఈ డబ్బులు నా దగ్గర ఉంచుతాను. వీటితోటే లలితను చదివిద్దాం, మా పాప రేఖతో? పాటు. ప్రభుత్వ బడిలో చేరితే ఖర్చులు కూడా ఏమంత ఉండవు- మధ్యాహ్నం భోజనం బడిలోనే పెడతారు; ఇక ప్రొద్దున-మాపున భోజనం మా యింట్లోనే చేయచ్చు- మెల్లగా వనిత కూడా కనీసం ఒకపూట బడికి పోవచ్చు" అన్నారు.అట్లా లలిత బడికి వెళ్లటం మొదలెట్టింది. రామారావుగారు ఆరోజునుంచి లలిత-వనితలకు చాలా సహాయం చేశారు. తన సొంత కూతురు రేఖతో పాటు వాళ్లనీ ఒకేలా చూసుకున్నారు. అయితే ఒక రోజున రామారావు గారి చేతి గడియారం మాయం అయ్యింది. ఆయన స్నానం చేసేముందు దాన్ని, తన కళ్లజోడును ముందుగదిలో టేబుల్ మీద పెట్టి వెళ్ళారు. వచ్చి చూసేసరికి అది లేదు! తన గడియారాన్ని ఎవరో తీసారని ఆయనకు అర్థం అయ్యింది. కానీ? ఎవరు?ఆ సమయానికి రేఖ బడికి వెళ్ళి ఉన్నది. వనిత ఇల్లు తుడుస్తూ ఉండింది. రామారావుగారికి వనిత మీద కొద్దిగా అనుమానం వచ్చింది. "బయటివాళ్లను ఇంట్లో పెట్టుకోవద్దంటే విన్నారా? చూడండి, ఇట్లానే అవుతుంది. ఈ రోజున గడియారం, రేపు మరొకటి!" అని రామారావుగారి భార్య గట్టిగా అనటం మొదలు పెట్టింది. అది విని వనిత చాలా నొచ్చుకున్నది. ఆ పాప చిట్టి హృదయం చిన్నబోయింది. ఇల్లు తుడిచేటప్పుడు తను కూడా చూసింది- నిజంగానే ఆ గడియారం టేబుల్ మీద ఉండింది. మరి ఇప్పుడు అది ఎటు పోయింది? ఆ రోజంతా వనిత మనసు మనసులో లేదు. ఒక వైపున పని చేస్తూనే మరో వైపున ఇల్లంతా వెతుకుతూ ఉండింది. గడియారం జాడలేదు.ఆరోజు సాయంత్రం ఇంటికి వెళ్ళాక, మాయమైన గడియారం? గురించి చెల్లెలికి చెప్పింది వనిత. "ఇవాళ్ళ బడిలో రేఖ తన స్నేహితురాళ్లకు ఒక గడియారం చూపిస్తూ ఉండింది. అదే అయి ఉంటుంది బహుశ:. నువ్వేం? కంగారు పడకు- రేపు నువ్వు వెళ్ళేసరికి గడియారం ఇంట్లోనే ఉంటుంది చూడు" అని అక్కను ఊరడించింది.మరునాడు వనిత పనికి వెళ్ళేసరికి, నిజంగానే గడియారం? యథాప్రకారం టేబుల్ మీద ఉండింది. రేఖ దాన్ని తిరిగి తీసుకొచ్చేసిందనమాట! అయితే గడియారం గురించి, రేఖ దాన్ని బడికి తీసుకెళ్లటం? గురించి తనతో ఏమైనా చెబుతారేమోనని ఆ రోజంతా చాలా ఎదురుచూసింది వనిత. కానీ రామారావుగారు ఆఫీసుకు వెళ్ళిపోయారు; ఆయన భార్యేమో తనకుగా ఏమీ అనలేదు! మరునాటికి వనితకు జ్వరం వచ్చేసింది. ఆ పాపకు ఇక పనికి వెళ్లాలనిపించలేదు. లలిత బడికి వెళ్ళింది; వనిత మూలుగుతూ ఇంట్లోనే పడుకున్నది.ఆరోజు సాయంత్రం అవుతుండగా వచ్చారు రామారావుగారు. వనితను, లలితను తమ ఇంటికే తీసుకెళ్ళారు. డాక్టరును పిలిపించి మందులు ఇప్పించారు. నిద్రలో అంతా వనిత కలవరిస్తూనే ఉండింది- 'నేను గడియారం తీయలేదు' అని. మరునాడు జ్వరం కొద్దిగా తగ్గాక, వనిత వెళ్ళి రామారావుగారికి చెప్పింది- "ఇంక నేను పని మానేస్తాను" అని. రామారావుగారు నవ్వారు. "అర్థమైందా?" అన్నట్లు భార్యవైపు చూశారు. రామారావుగారి భార్య కళ్ళనీళ్ళు పెట్టుకొని వనిత చేతులు పట్టుకొన్నది. రామారావుగారు వనితతో? అన్నారు "మేమిద్దరం నిన్న దీని గురించి బాగా ఆలోచించాం- నిజంగానే, నిన్ను ఇక పనిలోంచి తీసేస్తున్నాం!" అని. వనిత నిర్ఘాంత పోయింది. రామారావుగారు కొనసాగించారు చిరునవ్వుతో- "అయితే విను- ఇకనుండి మీ అక్కచెల్లెళ్ళిద్దరూ వేరుగా ఉండటానికి వీలులేదు- మాతోబాటు మా ఇంట్లోనే ఉండాలి. మేం ఇద్దరం మిమ్మల్ని పెంచుకోవాలని నిర్ణయించుకున్నాం. ఇకపైన మాకు ముగ్గురు ఆడపిల్లలు. నువ్వు, లలిత, రేఖ. ముగ్గురూ బడికి వెళ్ళాలి; ఆరోగ్యంగా, బలంగా, ఎదగాలి. గొప్పవాళ్ళవ్వాలి!" "అవునే, మా మాట కాదనకు!" అన్నది రామారావుగారి భార్య. వనిత మళ్ళీ నిర్ఘాంతపోయింది- అయితే ఈసారి సంతోషంగా! అటు తర్వాత వనిత కూడా బడికి వెళ్లటం మొదలు పెట్టింది. రామారావుగారికి ఇప్పుడు ముగ్గురు పిల్లలు! ముగ్గురూ చక్కగా చదువుకుంటున్నారు. ముగ్గురూ తప్పకుండా గొప్పవాళ్లవుతారు!

# వెంకటేశ్ సినిమాపై అప్డేట్

**● ఇచ్చిన తరుణ్ భాస్కర్**

**లహరి , జనవరి 28,సితార :**
ఫ్యామిలీ హీరో వెంకటేశ్?తో దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించాల్సిన సినిమా చాలాకాలంగా వాయిదా పడుతూ వస్తోంది. అయితే సినిమాకు సంబంధించి తాజాగా తరుణ్ భాస్కర్ కీలక అప్డేట్ ఇచ్చారు. తరుణ్ భాస్కర్ హీరోగా దర్శకుడు సంజీవ్ ఏఆర్ 'ఓం శాంతి శాంతి శాంతిః' మూవీని తెరకెక్కించారు. ఈ సినిమాలో టాలీవుడ్ యంగ్ బ్యూటీ ఈషా రెబ్బా హీరోయిన్?గా నటించారు. ఈ చిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కానుంది. మూవీ ఈ ప్రమోషన్లలో భాగంగా సోమవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన నటుడు విశ్వక్ సేన్ హాజరయ్యారు. ఈ ఈవెంట్?లో తరుణ్ తన కెరీర్?లో చాలా కాలంగా ఎదురుచూస్తున్న వెంకటేశ్?తో చేయాల్సిన ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో ఫుల్? వైరల్?గా మారాయి.

విక్టరీ వెంకటేష్?తో 'డెక్కన్ డెర్బీ'
గుర్రపు పందెం జూదగాడి కథాంశంతో విక్టరీ వెంకటేశ్?తో 'డెక్కన్ డెర్బీ' అనే చిత్రాన్ని ప్లాన్ చేసినట్లు 2019లో తరుణ్ తెలిపారు. ఈ సినిమాను నిర్మించేందుకు సురేశ్ బాబు కూడా అంగీకరించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ ఇంకా పూర్తి కాలేదని చెప్పారు. ఈ విషయంపై స్పందించిన తరుణ్ భాస్కర్? "ఆ ప్రాజెక్ట్?ను తాత్కాలికంగా నిలిపివేయడం నా నిర్ణయమే. ముఖ్యంగా స్క్రీన్?ప్లేలో, రెండో భాగంలో ఇంకా మెరుగులు దిద్దాల్సి ఉంది. అలాగే సినిమా టెక్నికల్ స్టాండర్డ్స్ కూడా ఒక కారణం" అని స్పష్టం చేశారు. ప్రస్తుతం స్క్రిప్ట్?పై మళ్లీ సీరియస్?గా పని చేస్తున్నానని ఆయన వెల్లడించారు.

**షూటింగ్ ఎప్పుడంటే?**
సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే ప్రశ్నకు "ఈ ఏడాదైనా కావచ్చు, లేదా తర్వాతైనా కావచ్చు. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ పూర్తిగా నాపైనే ఆధారపడి ఉంది" అని తరుణ్ సమాధానమిచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన పనులు ఇంకా చేయాల్సి ఉందని డైరెక్టర్? తలిపారు. ఈ కాంబినేషన్ కోసం వెంకీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకవేళ ఈ సినిమా పట్టాలెక్కితే, తరుణ్ భాస్కర్ దర్శకత్వంలో స్టార్ హీరో ప్రధాన పాత్రలో నటించే తొలి చిత్రంగా అతని కెరీర్?లో ఈ చిత్రం నిలవనుంది.

**ఈ సినిమా విషయానికి వస్తే**
ఇక తరుణ్ భాస్కర్--వెంకటేశ్? ప్రాజెక్ట్ విషయానికొస్తే, ఇది క్రైమ్ కామెడీ లేదా హారర్ కామెడీ నేపథ్యంలో ఉండొచ్చని గతంలోనే తరుణ్ సంకేతాలు ఇచ్చారు. తాజాగా స్క్రిప్ట్ పనులు తుది దశకు చేరుకున్నాయని, వెంకటేశ్? బాడీ లాంగ్వేజ్?కు తగ్గట్టుగా చాలా కొత్తగా ఈ సినిమా ఉండబోతోందని ఆయన

**ఆశాభావం వ్యక్తం చేశారు.**

వెంకటేశ్? బిజీ లైనప్
ఇదిలా ఉండగా, విక్టరీ వెంకటేశ్? ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంతో బిజీగా ఉన్నారు. అలాగే 'సంక్రాంతికి వస్తున్నాం' సీక్వెల్?తో పాటు అనిల్ రావిపూడితో మరో ప్రాజెక్ట్ కూడా ఆయన లైనప్?లో ఉన్నట్లు సమాచారం. వెంకీ-- తరుణ్ భాస్కర్ కాంబినేషన్ నిజమైతే టాలీవుడ్?లో ఇది మరో ఇంట్రెస్టింగ్ కాంబినేషన్ అవుతుందనే చెప్పాలి.



